RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 309 పేజీలు : 6 వెల: రూ : 2 శుక్రవారం , 29- మార్చి 2024

# లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ ఎనిమిదో జాబితా విడుదల..



లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ.. అభ్యర్థుల ఖరారు ప్రక్రియను పూర్తి చేస్తున్నాయి అన్ని పార్టీలు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అభ్యర్థుల ఎనిమిదో జాబితాను విడుదల చేసింది. బుధవారం (మార్చి 27, 2024) రాత్రి ఆలస్యంగా వచ్చిన ఈ జాబితాలో మొత్తం 14 అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. జార%ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ స్థానాలకు సంబంధించి మొత్తం నాలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులను ప్రకటించారు. కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాపై మధ్యప్రదేశ్‌లోని గుణ స్థానం నుంచి రావ్ యద్వేంద్ర సింగ్‌కు అవకాశం ఇవ్వగా, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌పై కాంగ్రెస్ విదిశా నుంచి ప్రతాప్ భాను శర్మను పోటీకి దింపింది. ఇక తెలంగాణలో ఉన్న మొత్తం 17 స్థానాలకు గాను ఇప్పటికే 9 సీట్లలో అభ్యర్థులను ఖరారు చేయగా.. తాజాగా మరో నలుగురితో జాబితాను ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ స్థానాలకు మాత్రమే తెలంగాణలో అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.కాగ్రెస్ పార్టీ 8వ జాబితాలోని అభ్యర్థులు నిజామాబాద్- తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదిలాబాద్(ఎస్టీ)- డాక్టర్ సుగుణ కుమారి మెదక్- నీలం మధు .భువనగిరి- చామల కిరణ్ కుమార్ రెడ్డి . కాంగ్రెస్ పెండింగ్ సీట్లుః కరీంనగర్ వరంగల్ ఖమ్మం హైదరాబాద్ దీనికంటే ఒక రోజు ముందు, 2024 మార్చి 26న జరిగిన 'సెంట్రల్ ఎలక్షన్ కమిటీ' (%జజుజ%) సమావేశంలో సార్వత్రిక ఎన్నికలకు అభ్యర్థుల పేర్ల ఏడవ జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. ఇందులో ఐదు పేర్లు ఉన్నాయి. నలుగురు పేర్లు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవి కాగా, ఒకరి పేరు తమిళనాడుకు చెందిన నియోజకవర్గాలు ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని సుర్గుజా (ఎస్టీ) నుంచి శశి సింగ్, రాయ్‌గఢ్ (ఎస్టీ) నుంచి డాక్టర్ మైన్ దేవి సింగ్, బిలాస్‌పూర్ నుంచి దేవేంద్ర సింగ్ యాదవ్, కాంకేర్ (ఎస్టీ) నుంచి బీరేష్ ఠాకూర్‌లకు అవకాశం ఇవ్వగా, మైలాడుతురై స్థానం నుంచి ఆర్ సుధ బరిలోకి దిగారు.

# రెండు రోజు జగన్ బస్సుయాత్ర.. అన్ని వర్గాలు వైసీపీకి బ్రహ్మరథం





వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏపీ సీఎం జగన్ రెండో రోజు యాత్రలో ఎర్రగుంట్ల గ్రామానికి చేరుకుని అక్కడి ప్రజలతో సమావేశం అయ్యారు. సంక్షేమ పథకాలపై.. ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఒక్క ఎర్రగుంట్లకు.. 58 నెలల్లో తామేం చేశామన్నది.. లెక్కలతో సహా వివరించారు సీఎం జగన్. ఎర్రగుంట్లలో 93శాతం ప్రజలకు పార్టీలు చూడకుండా సంక్షేమం అందించామన్నారు. మొత్తం 1391 మంది ఇళ్లకు చెందిన లబ్దిదారులకు.. వివిధ పథకాల ద్వారా 48 కోట్ల.. 74లక్షల 34వేల 136 రూ-పాయలు అందించామన్నారు సీఎం జగన్. అవినీతికి తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేశామన్నారు సీఎం.ఆ తర్వాత దాదాపు గంటకు పైగా సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు సీఎం జగన్. పథకాలతో.. తాము ఎంతలా లబ్ది పొందామో.. సీఎంకు వివరించారు ఎర్రగుంట్ల ప్రజలు. ఇన్నేళ్లలో.. ఏ ప్రభుత్వంలోనూ ఇంతలా లబ్ధి పొందలేదని.. ఎమోషనల్ అయ్యారు. ఇదే సమయంలో ఓ అభిమాని.. జగన్‌ను మిమిక్రి చేశారు. బహిరంగ సభల్లో జగన్ ఎలా మాట్లాడతారో అదేవిధంగా మిమిక్రీతో ఆకట్టుకున్నాడు ప్రసాద్ అనే అభిమాని.మిమిక్రి తర్వాత ప్రసాద్‌ను స్టేజ్‌పైకి పిలిపించుకుని ఆప్యాయంగా మాట్లాడారు సీఎం జగన్. వారితో కలిసి ప్రత్యేకంగా ఫొటో దిగారు. ఎర్రగుంట్ల ప్రజలతో.. ముఖాముఖిలో.. చంద్రబాబు టార్గెట్‌గా విమర్శలు గుప్పించారు సీఎం జగన్. 75ఏళ్ల వయసున్న వారు.. 14 ఏళ్లు అధికారంలో ఉన్నా.. చిన్నవాడైన తాను చేసిన పనులు చేయలేకపోయారన్నారు. ఎర్రగుంట్ల నుంచి దీబగుంట్ల మీదుగా నూనెపల్లి క్రాస్ దగ్గరకు చేరుకుని.. అక్కడ భోజన విరామం తీసుకుంటారు సీఎం జగన్. సాయంత్రం నాలుగున్నరకు నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో మేమంతా సిద్ధం సభలో పాల్గొంటారు జగన్. సభ తర్వాత.. పాణ్యం, సుగాలిమిట్ట, హుస్సేనాపురం, ఓర్వకల్, నన్నూర్, పెద్దటేకూరు, చిన్నకొట్టాల, నాగలాపురం మీదుగా పెంచికలపాడులో నైట్ క్యాంప్‌కు చేరుకుంటారు సీఎం జగన్.

# కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణిస్తోంది: సునితా కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణిస్తున్నదని ఆయన భార్య సునితా కేజ్రీవాల్ తెలిపారు. ప్రస్తుతం ఈడీ కస్టడీలో కేజ్రీ ఉన్న విషయం తెలిసిందే. మరో నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీని పొడిగించారు. ఆ ప్రకటన రావడానికి కొన్ని క్షణాల ముందు ఆమె ఈ విషయాన్ని తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగాలేదని, మన సీఎంను వేధిస్తున్నారని, ప్రజలు దీనికి తగిన సమాధానం ఇస్తారని సునితా కేజ్రీవాల్ అన్నారు. రౌజ్ ఎవన్యూ కోర్టు ప్రాంగణంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. మార్చి 21వ తేదీన మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. తొలుత మార్చి 28వ తేదీ వరకు రిమాండ్‌కు పంపారు. ఇవాళ మళ్లీ ఆ కస్టడీని ఏప్రిల్ ఒకటో తేదీ వరకు పొడిగించారు.

# యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఉచిత కోచింగ్..



## ఏప్రిల్ 12 నుంచి దరఖాస్తుల స్వీకరణ

మెదక్, మార్చి 28: ప్రతిష్టాత్మక యూపీఎస్సీ-సీశాట్ 2025 పరీక్ష కోసం ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్, మైనార్టీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ మెదక్ జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి జెమ్లానాయక్ బుధవారం (మార్చి 27) ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటన కింద మొత్తం వంద మంది మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మొత్తం సీట్లలో మహిళా అభ్యర్థులకు 33.33శాతం సీట్లు, దివ్యాంగులకు 5 శాతం సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత ఈ సదావకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన సూచించారు. ప్రవేశ పరీక్ష ద్వారా అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు.హైదరాబాద్ మైనార్టీ స్టడీసర్కిల్‌లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు మాత్రమే ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. అయితే దరఖాస్తు దారుల కుటుంబం వార్షిక ఆదాయం ఏడాదికి రూ.5 లక్షలలోపు ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్హతల కింద డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు. పై అన్నీ అర్హతలున్న మైనార్టీ అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో ఏప్రిల్ 12, 2024వ తేదీలోగా అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సివిల్స్ ఉచిత కోచింగ్‌కు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28, 2024వ తేదీన ఉంటుందని అన్నారు. ఇతర సందేహాలు, వివరాల కోసం 040-23236112 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# హైలైట్స్

## తెలంగాణ టెట్ 2024కు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం..




తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (మార్చి) 2024 నిర్వహణకు రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. టెట్ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. మార్చి 27 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తు లింక్ అందుబాటులోకి వచ్చింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడంలో నిమగ్నమయ్యారు. ఏప్రిల్ 10వ తేదీ వరకు దరఖాస్తులకు గడువు ఇచ్చింది. ఇక మే 20 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఇప్పటికే నోటిఫికేషన్‌లో విద్యాశాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షను నిర్వహిస్తారు. కాగా ప్రభుత్వం భర్తీ చేసే ఉపాధ్యాయుల పోస్టులకు హాజరుకావాలంటే తప్పనిసరిగా టెట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది. టెట్‌లో కనీస అర్హత మా-ర్కులు సాధించిన వారు టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) రాసేందుకు అర్హులు. టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. టీఆర్‌టీలో 80 శాతం మార్కులకు పరీక్ష నిర్వహించి మిగిలిన 20 శాతం మార్కులను టెట్ నుంచి తీసుకుని తుది ర్యాంకు నిర్ణయిస్తారు.టెట్ పరీక్ష మొత్తం 2 పేపర్లకు ఉంటుంది. పేపర్-1కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డీఈడీలో అర్హత సాధించి ఉండాలి. ఇంటర్‌లో జనరల్ అభ్యర్థులు 50 శాతం, ఇతరులు 45 శాతం మార్కులు తప్పనిసరిగా సాధించి ఉండాలి. 2015లోపు డీఈడీ చేసిన వారైతే జనరల్ అభ్యర్థులు ఇంటర్‌లో 45 శాతం, ఇతరులకు 40 శాతం మార్కులతో పాసైతే అర్హత సాధించినట్లే. ఇక టెట్ పేపర్-2కి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డిగ్రీ, బీఈడీలో కనీస అర్హత మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి. డిగ్రీలో జనరల్ అభ్యర్థులు 50 శాతం, ఇతరులకు 45 శాతం మార్కులు సాధించి ఉండాలి. 2015లోపు బీఈడీ చేసిన వారైతే జనరల్ అభ్యర్థులు 50 శాతం, ఇతరులు 40 శాతం మార్కులు సాధించినా అర్హత సాధించినట్లే.ఆన్‌లైన్ దరఖాస్తు సమయంలో ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. రెండు పేపర్లు రాస్తే రూ.2,000, మూడు పేపర్లకు రాస్తే రూ.3000 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. టెట్ ఒక్కో పేపర్ 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. జనరల్ కేటగిరీలో 90 మార్కులు, బీసీలో 75 మార్కులు, ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు 60 మార్కులు సాధిస్తే టెట్ అర్హత పొందొచ్చు. పేపర్-1 పరీక్ష ఉదయం 9 గంటల నుంచి 11.30 వరకు, పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు ఉంటుంది.

## ప్రజలకు అలర్ట్..

## శుక్రవారం ఎండలతో జాగ్రత్త అంటోన్న అధికారులు..



ఇంకా మార్చి నెల పూర్తికానేలేదు ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 10 గంటలకే భానుడి భగభగలు మండుతున్నాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఇంక ఏప్రిల్ చివరి నాటికి పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో వడగాల్పులు హడలెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలను అప్రమత్తం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. శుక్రారం రాష్ట్రంలో వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు అధికారులు అలర్ట్ చేశారు. రాష్ట్రంలో ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులు ప్రభావం చూపనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. శుక్రవారం 42 మండలాల్లో వడగాల్పులు, శనివారం 44 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. శుక్రవారం వడగాల్పులు వీచే అవకాశం ఉన్న 42 మండలాల్లో.. వైయస్సార్ కడప 18, నంద్యాల 8, పార్వతీపురమన్యం 8, ఎన్టీఆర్ 6, గుంటూరు 1, పల్నాడు ఒక్క మండలంలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రవ-ంత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఉదయం 10 గంటల తర్వాత బయటకు వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు. అలాగే మధ్యాహ్నం ప్రయాణాలు చేసే వారు కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.

# సకాలంలో అస్తి పన్ను చెల్లించని రెస్టారెంట్, కార్యాలయం సీజ్




**-ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు**

**ఉప్పల్, మార్చి 28( వాస్తవ తెలంగాణ ):**ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించని వారి ఆస్తులు జప్తు చేస్తామని ఉప్పల్ డిప్యూటి కమిషనర్ జి. అంజనేయులు పేర్కొ న్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ ప్రధాన రహదారి, నాగోల్ రోడ్ లోని గ్రీన్ ఫ్యామిలీ రెస్టారెంట్, ఎన్ ఆర్ హాలిడేస్ ఇన్ఫ్రా అస్తి పన్నులు చెల్లించని వాటిని సీజ్ చేశారు. ఈసందర్భంగా డిప్యూటీ కమిషనర్ అంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆస్తి పన్నుపై 90 శాతం వడ్డీ మాఫీ చేసిందని, పన్నులు సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని సూచించారు. చాలా కాలంగా ఆస్తి పన్నులు చెల్లించకుండా ఉన్న రెస్టారెంట్, కార్యాలయం ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈనెల 31వ తేదిలోగా ఆస్తి పన్నులు చెల్లించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, రెవెన్యూ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి విస్తృత పర్యటన




సైనిక్ పురి, మార్చి 28( వాస్తవ తెలంగాణ): చర్లపల్లి డివిజన్ చక్రిపురం ,టీచర్స్ కాలనీ ,సీతారాం కాలనీ,మారుతి కాలనీ ,గాంధీ నగర్ , సోనియా గాంధీ నగర్ ఫేస్ -2 కాలనీ లలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,కాలనీ వాసులు, కాలనీ అధ్యక్షులతో కలిసి కలిసి పర్యటించారు.స్థానిక సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు.ఆ కాలనీలో కొన్ని చోట్ల డ్రైనేజీలు సమస్య , ప్రధానంగా మంచినీటి పైప్ లైన్ సమస్యలను గుర్తించి ,అలాగే సీసీ రోడ్ ఎర్పాటు చేయాలని కాలనీ వాసులు కొరగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కార మార్గాన్ని చూపుతామని నియోజకవర్గ పరిధిలోని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారమందిస్తామని సంబందిత అధికారులతో మాట్లాడి ఈ సమస్యలను తప్పక నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకుడు నేమూరి మహేష్ గౌడ్ , డివిజన్ అధ్యక్షులు డప్పు గిరిబాబు ,చక్రిపురం కాలనీ ప్రెసిడెంట్ రాఘవ రెడ్డి , బుచ్చిరెడ్డి ,టీచర్స్ కాలనీ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, సీతారామ్ కాలనీ ప్రెసిడెంట్ ఆశోక్ ముదిరాజ్ ,గాంధీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీశైలం ,మారుతి నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డా కాంగ్రెస్ గెలుపును ఎవరు అడ్డుకోలేరు




**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఉప్పల్, మార్చి 28 ( వాస్తవ తెలంగాణ ):** మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వ-రరావు పేర్కొన్నారు. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా తెలిపారు. గత లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా రేవంత్ రెడ్డికి భారీ మెజార్టీని ఇచ్చి ఘనత ఇక్కడి ఓటర్లకు ఉందన్నారు. గతంలో రేవంత్ రెడ్డి వలె ఇప్పుడు సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తుమ్మల పిలుపునిచ్చారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ స్థాయి సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. ప్రతి నాయకుడు కార్యకర్త ఎన్నికల వరకు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ,ఉప్పల్ ,చెర్లపల్లి,కాప్రా కార్పొరేటర్లు మందముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి ,స్వర్ణరాజ్ శివమణి ,టీపీసీసీ ప్రతినిది తౌఫిక్ ,ఆగి రెడ్డి ,మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి ,సింగి రెడ్డి ధన్ పాల్ రెడ్డి ,అంజి రెడ్డి , కృష్ణా రెడ్డి , సీత రామ్ రెడ్డి , రామ్ రెడ్డి ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి ,ఉప్పల్ అధ్యక్షులు ఆకారపు



అరుణ్ ,లింగంపల్లి రామకృష్ణ ,సుర్వి మురలి గౌడ్ , తవిడబోఈన గిరిబాబు , పత్తి కుమార్ ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,ఉమేష్ గౌడ్ ,బజారు జగన్ నాథ్ ,తెల్కల మోహన్ రెడ్డి, అమరేశ్వరి , వెంకటేశ్వర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,బాకారం లక్ష్మణ్ ,శ్రీకాంత్ గౌడ్ ,విజయ్ ,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి ,నాగశేషు ,లూకాస్ ,గరిక సుధాకర్ ,అంజయ్య ,ఆగం రెడ్డి ,తుమ్మల దేవి రెడ్డి ,ఈగ ఆంజనేయులు ,పాశికంటి నాగరాజ్ ,శ్రీనివాస్ యాదవ్ ,మాజీ కౌన్సిలర్ రాజేందర్ ,బల్ రెడ్డి ,ప్రభు ,రాజేష్ ముదిరాజ్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,పెద్ది సీను ,పోచయ్య ,పేట మురలి ముదిరాజ్ ,బిల్లకంటి యాదయ్య ,బాలయ్య బాబు ,గోపాల్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

# మెల్బోర్న్ మామ క్రియేటివ్ స్పేస్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జూబ్లీహిల్స్, మార్చి 28( వాస్తవ తెలంగాణ ): జూబ్లీ హిల్స్ లో వె-



ల్బోర్న్ మామ క్రియేటివ్ స్పేస్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఈఓ సతీష్ వర్మ మెల్బోర్న్ మామ స్థాపించి సృజనాత్మక రంగంలో మరోక కొత్త మలుపుని తీసుకోస్తున్నారు అని ఆయన అన్నారు. తనదైన శైలితో, సృజనాత్మకతను ఇంకోక మెట్టు ఎక్కిస్తు, కొత్తదనాన్ని పరిచయం చెయ్యాలన్న దృక్పదంతో సీఈఓ సతీష్ వర్మ న్యాయకత్వంలో మెల్బోర్న్ మామ క్రియేటివ్ స్పేస్ ఆఫీస్ హైదరాబాద్ లో ఘనంగా ప్రారంభం ఐనది అని ఇది ఇండో -



ఆస్ట్రేలియన్ చరిత్రలో మరోక మైలు రాయిగా చెప్పుకోవచ్చు . మొట్టమొదట 2017లో, మెల్బోర్న్ లో చదువుతున్న భారతీయ విద్యార్థులకు చేయుతనివ్వటానికి ప్రారంభించబడింది. క్రమక్రమంగా పరిచయాలు పెంచుకుంటూ, కలిసికట్టుగా పనిచేస్తూ, సృజనాత్మకతను ప్రదర్శిస్తూ, “మేము” అనే పద్ధతిలో కాకుండా “మనము” అనే తీరులో అందరితో కలుపుగోలుగా పైకి ఎదుగుతూ వచ్చింది. ముఖ్యంగా రకరకాల రంగాల నుంచి వచ్చే కళాకారులకు, రచయితలకు మరియు వ్యవస్థాపకులకు, వారి విజయానికి తోడుపడటానికి మెల్బోర్న్ మామ ప్రారంభించారు. కలిసికట్టుగా కృషి చేసి, అందరికీ చేయూతనిస్తూ ఒక మిలియన్ - డాలర్ సంస్థల దిశలోఎదగాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తుంది , ప్రతి ఒక్కరి కళలను సకారం చేసే మార్గంలో ప్రయాణం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోసాని పవన్, స్కయ్ ఆనంద్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో పరమేశ్వర్ రెడ్డి ప్రజా దర్బార్ సమస్యల పరిష్కారమే లక్ష్యం




ఉప్పల్, మార్చి 28 ( వాస్తవ తెలంగాణ): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ ను నిర్వహిస్తున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం



కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కు విశేష విశేష స్పందన లభిస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజా దర్బార్ కు విచ్చేసి తమ సమస్యలు చెప్పుకుంటున్నట్లుగా తెలిపారు. ఉప్పల్లోని పరమేశ్వర్ రెడ్డి నివాసంలో గురువారం జరిగిన ప్రజా దర్బార్ కు కాప్రా, ఏఎస్ రావు నగర్, చర్లపల్లి, నాచారం, మల్లాపూర్, హౌసింగ్ బోర్డ్, హబ్సిగూడ, రామంతపూర్, చిలుకానగర్, ఉప్పల్ డివిజన్ల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలతో పాటు ఇతర అన్ని రకాల సమస్యలను ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుంటున్నారు.

# జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

**ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి.**

**బెడుసుపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే**



ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):సంక్షేమ పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రానున్న ఎన్నికల్లో ఆయన సారధ్యంలో బరిలో నిలుస్తున్న ప్రతి అభ్యర్థిని ఆశీర్వదించాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం అనంతసాగరం మండలం బెడుసుపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ముమ్మరంగా పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి ప్రజలను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సంక్షేమ ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో జగనన్న సుపరిపాలన అందించారన్నారు. సంక్షేమ పథకాలతో పేదల ఆర్థిక ఇబ్బందులు తొలిగిపోతున్నాయని అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటితో గెలిపించాలని కోరారు.ప్రతి గ్రామంలో గత ప్రభుత్వాల కంటే పదింతల అభివృద్ధిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించారని, ప్రతి కుటుంబం ఆర్థిక ప్రగతి సాదించేందుకు సంక్షేమ పథకాలు, రైతున్నల కోసం రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా ప్రతి విభాగంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించారన్నారు. రాష్ట్రంలో చుక్కల భూముల సమస్యలు పరిష్కారం కావడంతో ఎంతో మంది రైతులు జగనన్నకు సర్వదా రుణపడి ఉంటామని చెబుతున్నారని అన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలను అడిగి తెలుసుకోవాల్సిన తాముఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని వివరిస్తూనే అవసరమైన పనులు గుర్తించి వారికి తెలియచేస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు సంక్షేమం ద్వారా ప్రభుత్వ భవనాల ఏర్పాటు ద్వారా ప్రజలకు అభివృద్ధిని అందచేశామని, రానున్న రోజుల్లో మౌళిక వసతులు కల్పనతో పాటు గ్రామస్తులు కోరిన మేరకు అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అన్నారు. అబద్దపు హామిలను నమ్మి మోసపోతే సంక్షేమ పారదర్శక పాలనకు దూరమవుతారన్న విషయాన్ని ప్రజలంతా గమనించుకోవాలని, పేదల జీవితాల్లో మరింత మార్పు తెచ్చే జగనన్నకు అండగా నిలివాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి పేర్కొన్నారు.

# గిరిని సొంతం చేసుకునేది ఎవరు?

**మేకపాటి వర్సెస్ కాకర్ల.**



నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో రాజకీయంగా ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న ఉదయగిరి నియోజకవర్గంలో అనేక విశేషాలు ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థులు 7సార్లు, టి డిపి 3సార్లు, వై సి పి 2సార్లు, జనతా పార్టీ, బి జె పి, కిసాన్ మజదూర్ పార్టీ ఒక్కోసారి స్వతంత్ర అభ్యర్థి ఒకసారి గెలుపొందారు. 1952లో కిసాన్ మజదూర్ పార్టీ అభ్యర్థి కోవి రామయ్య చౌదరి 1955లో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ మౌలాసాహెబ్ 1962లో పులి వెంకట రెడ్డి కాంగ్రెస్ తరుపున 1967లో స్వతంత్ర అభ్యర్థి ధనికుల నరసింహం 1972లో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నిబోయిన చెంచురామయ్య 1978, 83 లో బి జె పి అభ్యర్థి మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు గెలిచారు. 1985లో కాంగ్రెస్ తరుపున మేకపాటి రాజమోహన్ రెడ్డి 1989లో కాంగ్రెస్ అభ్యర్థి మాదాల జానకిరామ్ 1999లో టి డి పి అభ్యర్థిగా కంభం విజయరామి రెడ్డి గెలుపొందారు. 2004, 2009 కాంగ్రెస్ అభ్యర్థిగా 2019లో వై సి పి తరుపున మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి గెలుపొందారు. 2014లో టి డి పి అభ్యర్థి బొల్లినేని వెంకటరామారావ్ విజయం సాధించారు. ప్రస్తుతం ఏ ఎన్నికల్లో టి డి పి తరుపున కాకర్ల సురేష్ వై సి పి తరుపున మేకపాటి రాజగోపాల్ రెడ్డి నిలుస్తున్నారు. రాజకీయ సమగ్రమంలో వీరిద్దరూ తొలిసారిగా కొత్త వ్యక్తులే కావటం ఈ ఎన్నికల్లో ప్రధాన అంశం.



# ఎంఆర్ఎఫ్ హర్ష టైర్స్ షోరూం ప్రారంభోత్సవం




**ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగిరెడ్డి పద్మారెడ్డి**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో వరంగల్ ప్రధాన రహదారిలో జక్క దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంఆర్ఎఫ్ టి%ఁ%ఎస్ హర్ష టైర్స్ షోరూం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకటరెడ్డి గారు,ఎంఆర్ఎఫ్ టైర్స్ అధినేతలు,కార్పొరేటర్లు,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాలతో ఆత్మకూరు వైసీపీ అభ్యర్థి మేకపాటి భేటీ.



నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డితోఆత్మకూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. రూరల్ వైసీపీ అభ్యర్థి కార్యాలయంలో ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి మర్యాదపూర్వకంగా నెల్లూరు వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని కలసి రాజకీయ పరిస్థితులపై, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న మేమంతా సిద్ధం కార్యక్రమానికి సంబంధించిన పలుఅంశాలపైన చర్చించారు. ఇరువురి నాయకుల భేటీ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు డాక్టర్ పెళ్లకూరు కిరణ్ కుమార్ రెడ్డి, మర్రిపాడు జెడ్పీటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి ప్రదాత ఆదాలకు మద్దతు ఇవ్వండి





**- ఆదాల హిమబిందు**

**41వ డివిజన్లో తండ్రికి మద్దతుగా ప్రచారం.**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఎన్నికల ప్రచార పర్వంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల తనయ హిమబిందు నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో స్థిర-స్థాయిగా నిలిచిపోవాలన్నా తన తండ్రి నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ప్రతి ఒక్కరు వారి సంపూర్ణ మద్దత్తు ఇవ్వాలని ఆదాల హిమబిందు ప్రజలను కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా ఆమె గురువారం నియోజకవర్గంలోని 41వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తొలిసారిగా డివిజన్లో ప్రచారానికి విచ్చేసిన ఆదాల హిమబిందురెడ్డికి స్థానిక డివిజన్ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు భారీ స్వాగతం అందించారు. డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఆమె విస్తృతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి గారికి మద్దత్తుగా ఎన్నికల ప్రచారం చేస్తున్న ఆదాల హిమబిందుకు స్థానిక ప్రజలు ఆప్యాయంగా స్వాగతంపలికి అక్కున చేర్చుకున్నారు. ఎన్నికల ప్రచారం చేపడుతున్న ఆదాల హిమబిందు కొత్త, పాత అన్న తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ రానున్న ఎన్నికల్లో అభివృద్ధే ఆశయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న తన తండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. చక్కటి చిరునవ్వుతో ఆప్యాయంగా స్థానిక ప్రజలతో మమేకమవుతున్న ఆదాల హిమబిందుకు ప్రజల నుండి మంచి రెస్పాండ్ రావడం జరిగింది. ప్రతి ఒక్కరికి అభివాదం చేస్తూ రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయ సాయి రెడ్డిని ప్రజలు ఆదరించి మంచి మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచారంలో ఆదాల హిమబిందు కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 41వ డివిజన్ ఇంచార్జ్ కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, డివిజన్ నాయకులు వేలూరు గోపి, ప్రసాద్, శీను, ఏడుకొండలు, రాజా, మణికంఠ, అరుణమ్మ, మల్లి శ్రీనివాస్, ప్రసాద్, కొండమ్మ, సావిత్రమ్మ, మహేష్, సతీష్, కిషోర్ తదితరులతోపాటు జీ జీ హెచ్ కో-ఆర్డినేటర్ కాకుటూరు లక్ష్మీ సునంద, వైస్సార్సీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, వేలూరు శివసునీల్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, కొండేటి శివారెడ్డి, డివిజన్ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,వైస్సార్సీపీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్.

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):నెల్లూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ వెల్లడించారు. గురువారం స్థానిక నగరంలోని వి.ఆర్ లా కాలేజీ మరియు డీ.కే ప్రభుత్వ మహిళ కళాశాలలో పోలింగ్ అధికారులకునిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16 తేదీన ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడం జరిగింది అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి పోలింగ్ అధికారులు సహాయ పోలింగ్ అధికారులకు మూడు విడుదలగా శిక్షణా కార్యక్రమాలను ఇవ్వడం జరుగు తుందన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహించ డానికి 15వేల మంది పోలింగ్ సిబ్బందిని నియమించా మన్నారు. ఎన్నికలు పరిశీలించడానికి మరో వెయ్యి మంది మైక్రో అబ్జర్వర్ లను నియమించామన్నారు. జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి మొదటి విడత ఈరోజు2500 మంది సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎల్లు%శీ%డి మరో 2500 మందికి శిక్షణ ఇస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి మరో రెండు విడతలు ఎన్నికలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 12 మంది అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ ను ఏర్పాటు చేశామన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్



అధికారులకు మరియు సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణా కార్యక్రమాన్ని పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు సద్వినియోగం చేసుకొని చక్కగా ఎన్నికలు నిర్వహించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ,రెవిన్యూ డివిజనల్ అధికారి మలోల, పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో విద్యుత్ కోతతో ప్రజలు విల విల



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం అధికారులు విద్యుత్ కోత విధించడంతో ప్రజలు విలవిలాడిపోయారు మండలంలోని పంచాయతీలలో నేలటూరు గన్నేపల్లి ఉదయగిరి కృష్ణంపల్లి కుర్రపల్లి మిట్టపల్లి తదితర గ్రామాలలో విద్యుత్ కోతతో తాగునీటికీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు మరోపక్క ఎండ వేడిమి తట్టుకోలేక వృద్ధులు పసిపిల్లలు విలవిల లాడుతున్నారు

# సీత నగర్ తండాలో తాగునీటి సమస్యను పరిష్కారం చేయండి.

**అల్లాదుర్గం సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం**





వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి పవన్ : సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజక వర్గం అల్లాదుర్గం మండలంలోని సీతానగర్ తండాలో త్రాగునీటి సమస్యను తెలుసుకుంటున్న బిజెపి నాయకులు, అల్లాదుర్గ%శీ% అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు కే బ్రహ్మం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా ఈ తండాలో మంచినీటి మిషన్ భగీరథ ట్యాంకు ఉన్నప్పటికీ తండావాసులకు చుక్కనీరు అందడం లేదని, అన్నారు ఈ తండాలో సుమారు చిన్న పెద్ద 250 మంది నివసిస్తున్నారు. అసలే ఎండాకాలం అని తెలిసి కూడా మంచినీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయడం లేదని, ఈ తండావాసులు మంచినీటి కోసం దూర ప్రాంతాల్లో ఉన్న ఇతరుల బోరు బావుల వద్ద నుంచి మూసుకు రావలసిన పరిస్థితి నెలకొందని అన్నారు ఇంటింటికి నల్ల సౌకర్యం ఉన్నప్పటికీ చుక్క నీరు అందకపోవడం పట్ల ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని అన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని, %ఐజు% మిషన్ భగీరథ అధికారితో ఫోన్లో మాట్లాడడం, స్థానిక ఎంపీడీవోకు ఫిర్యాదు చేయడం జరిగింది. అని తెలిపారు సమస్య పరిష్కారం కానిచో జిల్లా కలెక్టర్కు కూడా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, సంతోష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల శిక్షణకు గైర్హాజరైతే చర్యలు తప్పవు.

**- పిఓలు, ఏపీవోలు 100 శాతం హాజరయ్యే బాధ్యత ఆర్వోలదే..**






**- జిల్లా కలెక్టర్ హరి నారాయణన్:**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలకు గైర్హాజరైతే చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. గురువారం ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను కలెక్టర్ పర్యవేక్షించారు. తొలుత ఉదయగిరి మేకపాటి గౌతమ్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆత్మకూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. చివరిగా కోవూరు మండలం గంగపట్నం లో గల గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ తరగతులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 13న ఎన్నికల పోలింగ్ జరగనున్న దృష్ట్యా, ఎటువంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో రెండు విడతల్లో సుమారు 16 వేలమంది పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మొదటి విడత శిక్షణ కార్యక్రమం రిటర్నింగ్ అధికారుల సమక్షంలో పూర్తి చేసినట్లు చెపా-ఁరు. పోలింగ్ అధికారులు అందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సందేహాలను ముందుగానే నివృత్తి చేసుకోవాలని, ఎటువంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని సూచించారు. ఎన్నికల శిక్షణకు గైర్హాజరైన పోలింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని, నూటికి నూరు శాతం సిబ్బంది శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యే విధంగా రిటర్నింగ్ అధికారులు బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ ఆర్వోలను ఆదేశించారు. శిక్షణకు హాజరవు-తున్న పోలింగ్ అధికారులకు, సిబ్బందికి మంచి భోజనం అందించాలని, ఎక్కడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలతో కూడిన అల్పాహారం, భోజనం ఏర్పాటు చేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. సంగం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ప్రేమ్ కుమార్, మధులత, సేతు మాధవన్, ఈఆర్వోలు నెహ్రూ బాబు, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి లో మూగజీవాలను దాహార్తి తీరుస్తున్న ఓవర్ ఫ్లో పైపు వద్ద నీరు వృధా కాకుండా కట్టిన నీటి తొట్టెలు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండల పరిధిలోనిపుల్లాయా పల్లి గ్రామ పంచాయతీ లో గ్రామ పంచాయతీ నిధులతో వేసవి లో మూగజీవాలను దాహార్తిని తీర్చేందుకు పుల్లాయాపల్లి గ్రామ పంచాయతీ లో ఎప్పుడు నెల క్రితం నీటి తొట్టెలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ శ్యామలా దేవి క్రిష్ణారెడ్డి తెలిపారు. అన్నంపల్లి గ్రామం లోని డైరెక్ట్ పంపింగ్ స్కీమ్ ల యొక్క ఓవర్ ఫ్లో పైప్ చివర వద్ద నీరు వృధా కాకుండా ఈ వినూత్నమైన ఉపయోగకరమైన ప్రయోగం చేశారు. అవి నేడు గ్రామ పంచాయతీ లోని మూగ జీవాలు ఎక్కువ ఉండే గ్రామమైన అన్నంపల్లిలో మొదటగా నెల క్రితం కట్టించారు అని అవే ఇప్పుడు ఇలా ఉపయోగపడతున్నాయని పంచాయతీ కార్యదర్శి తేజ తెలియచేశారు. గ్రామంలోని పశువుల కాపరి లు అందరూ కూడా హర్షం వ్యక్తం చేసి పంచాయతీ పాలక వర్గానికి ధన్యావాదాలు తెలిపారు.

# పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయన్

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయన్ వెల్లడించారు గురువారం ఉదయగిరిలోని మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో పోలింగ్ అధికారులు అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు ఇస్తున్న ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి హరి నారాయన్ గురువారం పరిశీలించారు ట్రైనింగుకు హాజరు కానీ వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్ఓ ఏ ఆర్ ఓ లకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడం జరిగింది అన్నారు ఎన్నికలు నిర్వహించడానికి పోలింగ్ అధికారులు సహాయ పోలింగ్ అధికారులకు మూడు విడతలగా శిక్షణ కార్యక్రమాలను ఇవ్వడం జరుగుతుందన్నారు జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి 15,000 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి మొదటి విడత శిక్షణ ఇస్తున్నామన్నారు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మే-రకు 12 మంది అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్ను ద్వారా నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ అధికారులకు మరియు



సహాయపడగలరు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు శిక్షణ కార్యక్రమాన్ని పోలింగ్ అధికారులు సహాయ పోలింగ్ అధికారులు సద్వినియోగం చేసుకొని చక్కగా ఎన్నికలు నిర్వహించాలని ఆయన తెలియజేశారు ఈ ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ సహాయ ఎన్నికల అధికారి నెహ్రూ బాబు మండల స్థాయి అధికారులు రెవెన్యూ డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మృతి కుటుంబానికి ఆర్థిక సాయం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి పట్టణంలోని అరుంధతి వాడలో అందరికీ సుపరిచితుడైన పొదిలి తిరుపాలు (ఎమ్మెల్యే) ఇటీవల అకాల మరణం చెందారు ఈ విషయం స్థానిక బిట్ వన్ ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతి ఉదయగిరిఎంపీపీ పద్మజ వినయ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తనయుడు మేకపాటి అభినయ రెడ్డికి తెలియజేయడంతో ఆయన తక్షణమే స్పందించి 10000 రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు భవిష్యత్తులో ఆ కుటుంబానికి తమ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జి ఓబుల్ రెడ్డి ఉప సర్పంచ్ ముర్తుజాహుస్సేన్ నాయకులు గద్దం హజరత్ య్య తదితరులు పాల్గొన్నారు

# నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులను కలిసిన ఎంపీ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్.



నర్సాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సాపూర్ నియోజికవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ను నర్సాపూర్ క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఎంపీ అభ్యర్థిగా తన ఎంపికలో సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తనకి సంపూర్ణ ఆశీస్సులు కావాలనీ కోరారు. వచ్చే ఎన్నికల్లో మీ సలహాలు, సూచనలకు అనుగుణంగా ప్రచారంలో ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. అనంతరం ఆంజనేయులు గౌడ్ మరియు రాజీ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని మెదక్ పార్లమెంటు లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

# ఉదయగిరి అభివృద్ధి మా బాధ్యత

**త్రాగునీరు, సాగునీటి సమస్యలకు త్వరలో శాశ్వత పరిష్కారం**
**జగన్ సభలకు వస్తున్న ఆదరణతో ప్రతిపక్షాల వెన్నులో వణుకు**
**వైఎస్సార్సీపీకి ద్రోహం చేసిన వారికి తరిమికొట్టండి**
**నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి శ్రీ విజయసాయి రెడ్డి ఘన స్వాగతం**



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి అశీస్సులతో ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, తాగునీరు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించి ఈ ప్రాంతం సస్యశ్యామలం చేస్తామని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం ఉదయగిరి నియోజకవర్గం సీతారాంపురం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ ప్రభుత్వంలో మండలంలో పొలంగారిపల్లి నుంచి గంధంవారిపల్లి వరకు 9 కిలోమీటర్లు, బెడుసుపల్లి నుంచి క్రిష్ణంపల్లె వరకు 10 కిలోమీటర్ల రోడ్డు నిర్మించారని గుర్తుచేశారు. సాగునీటి సరఫరాకు, రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సోమశిల ప్రాజక్టు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. వెలుగొండ ప్రాజక్టు నుండి నీరు తెప్పిస్తూ మరోవైపు సోమశిల నుండి వచ్చే నీరు చెరువుల్లో నింపి ఈ ప్రాంతానికి సస్యశ్యామలం చేస్తామని అన్నారు. తాగునీటికి సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తామని అన్నారు. సీతారాంపురంలో చెరువులన్నింటికీ తెలుగుగంగ, సోమశిల నీటితో ప్రతి ఆరు నెలలకు నింపుతాం. దీంతో సాగునీటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. వైఎస్సార్సీపీని అమితంగా ఆదరించే నెల్లూరు ప్రజలు రాష్ట్ర భవిష్యత్ ని, రాష్ట్ర ప్రజల భవిష్యత్ ని నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి అఖండ మెజారిటీతో గెలిపించి జగన్మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. నెల్లూరు ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అలాగే పార్టీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, తాను ఈ ప్రాంత అభివృద్ధి, ఇక్కడి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. వైఎ-స్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున 6 సంవత్సరాలు రాజ్యసభ సభ్యుడిగా హోదా అనుభవించి, పార్టీకి వెన్నుపోటు పొడిచి పరాయి పంచన చేరిన పిరాయింపుదారులకు ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించ వద్దని, అటువంటి వారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రంలో కరువు కాటకాలు తాండవించాయని, ప్రజలు నికృష్ట పాలనను చూ-సారని అది ప్రజలెవ్వరూ మర్చిపోకూడదని హితవు పలికారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు పార్టీ రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని గుర్తుచేశారు. దీంతో సుదీర్ఘ పాదయాత్ర చేసి, ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకొని ప్రజల ఆశీర్వాదంతో 2019 మే 30 న పాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం అభివృద్ధి పాలన అందించారని అన్నారు. అప్పుడు వేసిన పునాదులే ప్రస్తుత కురుక్షేత్రంలో జగన్మోహన్ రెడ్డిని విజయపథంలో నడిపిస్తున్నాయని అన్నారు.జగన్ సభలతో ప్రతిపక్షాలకు వెన్నులో వణుకు జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న సభలకు ప్రజల నుంచి లభిస్తున్న అనూహ్య ఆదరణ చేసి ప్రతిపక్షాలకు వెన్నులో వణుకు మొదలైందని అన్నారు. జగన్ రథచక్రాల కింద ప్రతిపక్షాలు నలిగిపోవడం ఖాయమని అన్నారు. 5 సంవత్సరాల పాటు సీఎం జగన్ సంక్షేమ రాజ్యం, అభివృద్ధి పాలన అందించారని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, మేకపాటి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2012 నుంచి మూడు సార్లు పార్లమెంట్ కి, 2 సార్లు అసెంబ్లీకి పంపించి ఈ ప్రాంత ప్రజలు మేకపాటి కుటుంబ సభ్యులకు ఎంతగానో ఆదరించారని, రానున్న ఎన్నికల్లో మరోమారు మీ అభిమానం చూపించి ఎంపీగాహాతనను, ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. జగనన్న కాలనీ, ఇతర పెండింగ్ బిల్లు త్వ-రలో క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే నెల్లూరుకు సంబందించి పెండింగ్ బిల్లులు క్లియర్ చేసామని అన్నారు.అంతకు ముందు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడకు చేరిన జనసమూహం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ఉన్న ప్రేమను తెలియజేస్తుందని అన్నారు. ఈ జనాదరణ చేస్తే సీఎం జగన్ సంక్షేమ పాలనకు ప్రజలు తమ ఓటుతో సరైన న్యాయం చేస్తారని బావిస్తున్నానని అన్నారు. త్వరలో కొత్త మేనిఫెస్టో రాబోతుందని, సీఎం జగన్ ఐదేళ్లపాటు మచ్చలేని పాలన సాగించారని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత గొప్పగా ఎవరూ పరిపాలన చేయలేదని గుర్తు చేశారు. ప్రతిపక్ష తెలుగుదేశం నేతలు వాలంటీర్ల గురించి భయంకరంగా మాట్లాడుతున్నారని, వారు మాట్లాడిన మాట వారికే చెప్పుతో కొట్టినట్టు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఇక్కడ ఉండేది ఒకటే పార్టీ, అది వైఎస్సార్సీపీ. ఇక్కడ ఉన్నవారంతా వైఎస్సార్సీపీ అభిమానులే. ఇక్కడకు ఎంపీ అభ్యర్థిగా శ్రీ విజయసాయి రెడ్డి రావడం మన అదృష్టమని అన్నారు. వైఎస్సార్సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్దులకు సీతారంపురం మండలంలో 5వేలకు మించి మెజారిటీ వచ్చేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు వైయాస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఉదయగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారితో సీతారామపురం(ఎస్.ఆర్ పురం) మండలం ఎల్.వీ.ఆర్ కాలేజ్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు..మండుడెండను లెక్క చెయాకుండ ప్రజలు ఈ ర్యాలి,బహిరంగ సభలో పాల్గొన్నారు.. ఈ ర్యాలి,బహిరంగ సభలో సీతారాంపురం జడ్పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి సీతారాంపురం ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి , చింతం రెడ్డి సుబ్బారెడ్డి, దుగ్గిరెడ్డి గురవారెడ్డి, అల్లూరు రాజు,పెద్దెత్తన కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు...

# నెల్లూరు పార్లమెంటు పైనే దళిత క్రైస్తవ యువనాయకుని కన్ను



**స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి.**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : నెల్లూరు పార్లమెంటు నుండి యునైటెడ్ క్రిస్టియన్స్ ఆఫ్ ఇండియా (యూ సి ఐ) ఆం.ప్ర రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఓబుళాపురం దేవానంద్ రెడ్డి. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసా-మని వెల్లడించారు. గెలుపు తమ లక్ష్యం కాదని దళిత క్రైస్తవ ఓటర్ల శక్తి నిరూపించేందుకే పోటీచేసే ఆలోచన ఉన్నట్టు తెలుస్తుంది. భారీ మెజారిటీతో గెలవకపోయినా 2 లక్షల 70 వేల నుండి 2 లక్షల 80 వేల ఓట్లు సాధించి జిల్లాలో క్రైస్తవుల శక్తి ఏమిటో చూపిస్తామని అయన సవాల్ విసిరారు. నెల్లూరు జిల్లాలో 3412 చర్చీలు 5839 మంది సేవకులున్నట్లు అందులో 769 చర్చీ కాపరులు యూసిఐ లో సభ్యత్వం కలిగియున్నారని తెలియజేశారు. ఎన్నికల ప్రకటన వచ్చినా ఇప్పటివరకు ఎవరు కూడా క్రైస్తవుల గురించి మాట్లాడకపోగా, క్రైస్తవ నాయకులను, ఫెలోషిప్ లను కాదని ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాలోనే వారి దగ్గర చెంచాగిరి చేసేవారితోనే చర్చలు జరుపుతూ క్రైస్తవ నాయకులను అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా జిల్లాలో క్రైస్తవ ప్రజల ఇబ్బందులు గుర్తించే విధంగా లేరన్నారు. యూసిఐ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీతో మాట్లాడాకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అందుకే ఖచ్చితంగా తనే పోటీ చేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు పార్లమెంటు అభ్యర్థులుగా ఉన్న ఇరు పార్టీల నాయకులకు క్రైస్తవులంటేనే చిన్నచూపు ఉన్నట్లు అర్థమవుతోందని. జిల్లాలో క్రైస్తవుల ఐక్యత చాటి చెప్పడానికి ఇదో గొప్ప అవకాశమని సంఘ కాపరులకు పిలుపునిచ్చారు . అలాగే సోదర సమానులైన ముస్లీం మైనారిటీ సోదరులతో పోటి విషయం పై చర్చలు జరుపగా వారినుంచి కూడా స్పందన బాగుందన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా యుసిఐ అధ్యక్షులు,రెవ.ఆళ్ళ ప్రభు కుమార్ యుసిఐ అధికార ప్రతినిధి రెవ,మనోహర్ కార్యదర్శులు,డేవిడ్, యిర్మియా, జోసెఫ్ , కమిటీ సభ్యులు ఇశ్రాయేలు, ప్రభు చరణ్, రవి, థామస్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల యూసిఐ నాయకులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే పై రఘునందరావు తీవ్ర విమర్శలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యే దుబ్బాక కొత్త ప్రభాకర్ రెడ్డి పై మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఫైర్ అయ్యారు. పౌరుష పదజాలంతో పిచ్చి ప్రభాకర్ రెడ్డి కొత్త ప్రభాకర్ రెడ్డి అని ఆయన విమర్శలు చేశారు. నేను పైసలు వసూలు చేస్తున్నానని హరీష్ రావు కొత్త ప్రభాకర్ రెడ్డి అంటున్నారు. మీకు చేతనైతే సంగారెడ్డి అంబేద్కర్ చౌరస్తా వద్దకు రండి. మిమ్మల్ని పండబెట్టి కొట్టకపోతే నేను రఘునందన్ రావు ను కాదు. ఒరేయ్ నా కొజ్జా నా కొడుకు ఎప్పుడైనా ధైర్యం ఉంటే ఎదురెదురుగా మాట్లాడాలి చాటుకు మాట్లాడకూడదు ఇంకా ఎప్పుడైనా ఇంకొకసారి ఎవరినైనా నా పేరు తీస్తే ఇంటికొచ్చి అంగీ, లాగు ఊడదీసి కొడతా, అని హెచ్చరించారు.

# 43వ టీడిపి వ్యవస్థాపక దినోత్సవనికీ వేలదిగా తరలిరండి. నాగారం అధ్యక్షుడు కొండా జంగారెడ్డి

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ ..స్వర్గీయ నందమూరి తారక రామారావు మార్చి 29 వ తేదీన 1982 సంవత్సరం న తెలుగుదేశంపార్టీని స్థాపించిన 9 నెలలలోనే అధికారంలోకి తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా ప్రోత్సహించి పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించి, అదే విధంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహానుభావుడు అన్నా నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి 42 వసంతాలు పూర్తి చేసుకొని 43వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగ ఈనెల 29న మన నాగారం మున్సిపాలిటీ సత్యనారాయణ కాలనీ దగ్గర ఎన్టీఆర్ విగ్రహం కూ పూలమాలలు వేసి మన అన్నా కి ఉదయం 9 గంటలకు నివాళులర్పించడం జరుగుతుంది.కావున నాయకులందరూ హాజరు కాగలరని ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు , టీడిపి కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ అభిమానులు, మరియు సీనియర్ లీడర్లు అందరూ హాజరు కావాలని నాగారం మున్సిపాలిటీ టీడిపి అధ్యక్షుడు కొండా జంగారెడ్డి కొరారు.

# లారీ ఢీకొని యువకుడు వృత్తి



సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా: లారీ బైకు ఢీకొని ఒక్కరు వృత్తి చెందిన ఘటన సదాశివపేట జాతీయ రహదారిపై నుంచి జహీరాబాద్ వైపు వెళ్తున్న లారీ నిజాంపూర్ వైపు నుంచి సదాశిపేట కు బైకుపై వస్తున్న యువకుడిని డి కొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు మృతుడు సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామస్తుడిగా గుర్తించారు

# మంత్రి దామోదర రాజనరసింహాని కలిసిన మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

**ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు.**

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేయడంలో సహకరించిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహా ని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ హైదరాబాదులోని మినిస్టర్ క్వాటర్స్ లో కలిసి ధన్యవాదాలు తెలిపారు.తనను మెదక్ ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేయడంలో సహకరించిన మంత్రి దామోదర్ కు రుణపడి ఉంటానన్నారు. ఇందిరా గాంధీ లాంటి మహా నేత ప్రాతినిధ్యం వహించిన ఈ గడ్డ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అవకాశం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.మంత్రి దామోదర్ సలహాలు, సూచనల మేరకు ఆయన మార్గదర్శకత్వంలో అందర్నీ కలుపుకుని ముందుకు వెళ్లి మెదక్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పులి సంగప్ప గౌడ్ జన్మదిన వేడుకలు



**పాల్గొన్న- బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్**

సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో అమ్మ ఒడి హెూటల్లో పరమశివ పిరమిడ్ ధ్యాన కేంద్రం మరియు మిత్రబృందం ఆధ్వర్యంలో పులి సంఘప్ప గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి సంగప్ప గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేస్తూ ప్రతి మనిషి పుట్టడం సహజమే అలాంటి పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటున్నామంటే అట్టి పుట్టినరోజు నలుగురికి ఆదర్శంగా ఉండేలా మనిషి పుట్టినప్పటి నుండి అతని యొక్క కాలాన్ని సరైన మార్గంలో సద్వినియోగం చేసుకుంటే నలుగురికి ఆదర్శంగా, మార్గదర్శకంగా, చరిత్ర చెప్పుకోదగ్గ విధంగా ఉంటుందని కొనియాడుతూ అట్టి పుట్టినరోజుకు నిదర్శనంగా పులి సంఘప్ప గౌడ్ జన్మదిన వేడుకలను గుర్తించదగ్గ విధంగా చెప్పుకోవచ్చని తెలియజేశారు.ఈ యొక్క జన్మదిన వేడుకలలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ కూరెళ్ళ సదానంద్, కరాటే మాస్టర్ అశోక్, మోమిన్ పెట్ మండలం బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి మరియు మిత్ర బృందం పాల్గొన్నారు.

# శ్రీ దుర్గ భవాని మహా క్షేత్ర వార్షికోత్సవాలు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా ఈశ్వరాపురం ఇస్మాయిల్ ఖాన్ పెట్ గ్రామ మహాద్భుత ఆధ్యాత్మిక ఋతువుకు వేదిక కానుంది. లోక కళ్యాణార్థం 150 మంది ర-ుత్వికులు, 15 ఎగ్నంలచే 1,60,000 కమలములతో మహా యాగాన్ని నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. శ్రీ దుర్గా భవాని మహా క్షేత్ర 23వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 29వ తేదీ శుక్రవారం నుండి 31వ తేదీ ఆదివారం వరకు మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జరుగుతాయని ఆలయ ధర్మ అధికారి గురువారం తెలిపారు. పట్టణ ప్రజలు పల్లె ప్రజలు అందరూ హాజరై దుర్గ భవాని మహా క్షేత్ర వార్షికోత్సవాలను వైభవంగా జరుపుకోవాలని తెలిపారు.

# మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గురువారం. హైదరాబాదులోని తన మినిస్టర్ క్వార్టర్స్ లో కలిసి ధన్యవాదాలు తెలిపారు. మంత్రికి పుష్పగుత్యం అందిస్తూ తనను మెదక్ ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేయడంలో సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు రుణపడి ఉంటానని తెలిపారు. అలాగే ఘన చరిత్ర ఉన్న ఇంద్ర గాంధీ మహానేత ప్రతినిత్యం వహించిన ఈ గడ్డ నుంచి. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అవకాశం కల్పించటం వల్ల ఆనందం వ్యక్తం చేసినారు. తన గెలుపుకు మంత్రులు ఎమ్మెల్యేలు జెడ్పిటిసిలు ఎంపిటిసిలు అందరూ సహకరించి. అలాగే సర్పంచులు ఊర ఊర కార్యకర్తలు ఆశీర్వదించి ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపిక ఎన్నుకోగలరని నీలం మధు కోరినారు.



# శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం శ్రీకృష్ణ నగర్ కాలనీ పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట సిద్దాపూర్ కాలనీ వాటర్ ట్యాంక్ దగ్గర మూడు రోజులు ఈ కార్యక్రమాన్ని పాల్గొనాల మందిరం వాళ్లు అందరికీ ఆహ్వానం పంపినారు మనమందరం కూడా మనకు తెలిపిన వాళ్లను కూడా ఇంటికి కార్యక్రమంలో పాల్గొనుటకు ఆహ్వానిస్తున్నాం

# అక్రమంగా మద్యం, నగదు సరఫరా చేస్తే కఠిన చర్యలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాలో అక్రమంగా మద్యం, డబ్బు సరఫరా చేస్తే కటింగ్ చర్యలు తీసుకుంటామని ఎస్పీ రూపేష్ హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని చెప్పారు. ఎన్నికల అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు సమావేశంలో పోలీస్ అధికారులు అందరూ పాల్గొన్నారు.



# క్యాన్సర్ పై విద్యార్థులకు అవగాహన




జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం స్వప్నిక రేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. క్యాన్సర్ వచ్చేందుకు కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలు తదితర విషయాలను ఫౌండేషన్ ప్రతినిధి మహాలక్ష్మి విద్యార్థులకు వివరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ హిమాయత్నగర్ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధి ఆనంద్ పాఠశాల అవసరాలకు ఉపయోగపడే ప్రింటర్లను అందజేశారు.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలి




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :వచ్చే లోకసభ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి కలెక్టర్ ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ రూపేష్, అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎవరైనా ప్రలోభాలకు గురి చేస్తే ఫిర్యాదు చేయాలని సూచించారు సమావేశంలో ఎస్పీ రూపేష్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :వచ్చే

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలి

లోకసభ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి కలెక్టర్ ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ రూపేష్, అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎవరైనా ప్రలోభాలకు గురి చేస్తే ఫిర్యాదు చేయాలని సూచించారు సమావేశంలో ఎస్పీ రూపేష్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసిన తూప్రాన్ పోలీసులు

**అభినందించిన జిల్లా ఎస్పీ బాలస్వామి.**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ బస్సుస్టాండ్ లో గత నెల ఫిబ్రవరి 27న బస్సు ఎక్కుతున్న మహిళ నుండి 12, తులాల బంగారు ఆభరణాలు చోరీ కి గురయ్యాయి. తూప్రాన్ పోలీసులు ఇట్టి కేసును సవాలు గా తీసుకున్న తూప్రాన్ పోలీసులు అతి చాకచక్యంగా కేసు ను చేదించారు , తూప్రాన్ తూప్రాన్ డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ బాలస్వామి నిందితుల వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర కు చెందిన 5గురు పాత నేరస్థులు మహిళలు బస్టాండ్ లను టార్గెట్ చేసి చోరీల కు పాల్పడుతున్నారు.. నిందితుల నుండి బంగారు ఆభరణాలు రికవరీ తో పాటు వాళ్ళు వాడుతున్న కారు ,5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు మెదక్ ఎస్పీ బాల స్వామి తూప్రాన్ డిఎస్పీ వెంకట్ రెడ్డి తెలిపారు. నగల




చోరీ కేసును చేదించిన డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, సీఐ కృష్ణ, ఎస్సై శివానందం,తో పాటు ఐడి పార్టీ కానిస్టేబుల్ గోవర్ధన్, నాగేంద్రబాబు, వెంకట్, సురేష్, కృష్ణలను ఎస్పీ అభినందించారు.

# ఉపాధి హామీ కూలీలకు గుడ్ న్యూస్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించింది. దినసరి వేతనాలు 4-10 శాతం పెంచింది. దీంతో ఉపాధి కూలీలు కొంతవరకు మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కొంచెం పెరిగినట్టు మధ్యలో ఉన్నట్లుగా అనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో రూ. 28 పెరిగి రూ 300 కి చేరింది. హర్యానాలో అత్యధికంగా రూ. 374 పొందుతుండగా, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్ లో అత్యల్పంగా రూ. 234 అందుకుంటున్నారు ఈ పెంచిన వేతనాలు అప్రూవల్ ఒకటి నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు.

# ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం



**అధికార పార్టీ అవహేళనకు మానసికంగా కృంగిపోయి ఎంపీపీ రాజీనామా**



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : మండల ప్రజాపరిషత్ అర్జక్షురాలు కన్నెబోయిన జ్యోతి మండల ప్రజా పరిషత్ చైర్మన్ పదవికి రాజీనామా . ఇట్టి రాజినామా పత్రమును జిల్లా పరిషత్ సిఇఒ కి అందజేయడం జరిగింది. అట్టి రాజీనామాను ఆమె సానుకూలంగా స్పందించి ఆమోదించడం జరిగింది. ఇట్టి రాజీనామా కి కారణం మండల ప్రజా పరిషత్ చైర్మన్ గా నాలుగున్నర సంవత్సరాలు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో తనా వంతు కృషిగా మండలంలో చాలా అభివృద్ధి పనులు చేయగా. మొన్న జరిగిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో అధికార పార్టీ ఎంపిటీసీలు తనాపై దుష్ప్రచారం చెసి ఒక బీసీ మహిళ అని చూడకుండా ఇష్టం వచ్చినట్టు నానా బూతులు తిడుతూ అనను ఎగతాళి చేశారు. కొన్ని పార్టీల నాయకులకు మింగుడు పడక అధికార దాహంతో బిఆర్ఎస్ పార్టీ ఎంపిటీసీలను అధికార పార్టీ వాళ్ళు . అవిశ్వాసం పెట్టడం జరిగింది. ఈ మూడు నెలల్లో ఒక పదవి కాక్షతో తనను ఎన్నో విధాలుగా మహిళా అని చూడకుండా సర్వసభ్య సమావేశంలో అవహేళన చేశారు. దానికి గాను నేను మానసిక ఆందోళన చెంది ఎన్నో ఇబ్బందులకు గురై రాజీనామా చేశాను. ఇన్ని రోజులు నాకు సహకరించిన మండల ప్రజలకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట పాల్గొన్నవారు జనం పల్లి ఎంపిటిసి వేమవరపు సుధీర్ బాబు. సూరారం ఎంపీటీసీ దోమల సతీష్ యాదవ్. మునిపంపుల ఎంపిటిసి గాదె పారిజాత. రామన్నపేట ఎంపీటీసీగోరిగే నర్సింహ.

# కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెరాస పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

ఆర్మూర్ మార్చ్ 28 వాస్తవ తెలంగాణ న్యూస్ :నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సమక్షంలో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెరాస పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన ఐలాపూర్ సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్ , ఎక్స్ జెడ్ పి టి సి నవీన్ , ఎక్స్ సర్పంచ్ గంగాధర్ ,ఎక్స్ ఉప సర్పంచ్ గంగాధర్ ,మూడెడ్ల భజన్న ,కొండేలా భోజన్న , టప్పా రవి గ. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో చేసిన అభివృద్ధి పనులను చూసి ఈరోజు కాంగ్రెస్ పార్టీలోకి చాలామంది నాయకులు వస్తున్నారని చెప్పడం జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమ కరుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ప్రకటించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల అధ్యక్షులు మంద మహిపాల్ ,



లిఫ్ట్ చైర్మన్ భోజరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు ఇంద్రుడు ,కాంగ్రెస్ నాయకులు సాయినాథ్ గౌడ్ ,నాగరాజు ఐలాపూర్ రాజు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీనీ అధిక మెజారిటీతో గెలిపించుకోందం

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి :జహీరాబాద్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలో కేంద్ర ప్రభుత్వం పథకాల లబ్ధిదారులతో కలిసి రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీనీ అధిక మెజారిటీతో గెలిపించాలని గడపగడపకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందినవారి గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్ జిల్లా కార్యదర్శి అరుణ కౌలాస్ పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్, పట్టణ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, పట్టణ ప్రధాన కార్యదర్శి సంతోష్ పాలింకర్ (200) భుత్ అధ్యక్షులు సందీప్, శోభ రాణి అర్చన శారద అప్పం శ్రావణ్ శ్రీధర్ టేకురి వెంకట్, రూషబ్ వంశీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కలిసిన కాంగ్రెస్ నాయకులు

కూసుమంచి సుధీనం: రాయల నాగేశ్వరరావు గారిని శుభాకాంక్షలు తెలియజేసిన తిరుమలయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు తిరుమలాయపాలెం మండలం పర్యటన లో భాగంగా ఇటీవల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులైన రాయల నాగేశ్వరరావు గారికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ షేక్ షకీల్ పత్తి నాగేశ్వరావు ఆశీర్వాదం ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు



# ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి




కూసుమంచి వాస్తవ తెలంగాణ: ఉపాధి హామీ కూలీలకు అందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలిబి తిమ్మిడి హనుమంతరావు ఏ ఐ పి కె ఎం యస్ జిల్లా కార్యదర్శి డిమాండ్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం రాష్ట్రంలోనే గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పథకం ద్వారాపనులు చేసే వారి సంఖ్య జిల్లాలోనే గణనీయంగా ఉన్నదని,కరోనాకు ముందు జిల్లాలోనే 90 లక్షలకు పైగా పని దినాలను పూర్తి చేయగా, కరోనా సమయంలోనూ 60 లక్షలకు పైగా పని దినాలు పూర్తయ్యాయని అంతేగాక, రెండేళ్లుగా జిల్లాకు కేటాయిస్తున్న పని దినాల సంఖ్య తగ్గుతుందని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ శివ లింగం , తిమ్మిడి హనుమంతరావు అన్నారు .అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం వైరా డివిజన్ కమిటీ జనరల్ బాడీ ( సమావేశం) డివిజన్ ఉపాధ్యక్షుడు ఎస్కే జానీ అధ్యక్షతన సిపి ఐ(ఎంఎల్) మాస్ లైన్ విక్రమ్ భవన్లో జరిగింది.ఈ సమావేశంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏ ఐ పి కే ఎం ఎస్) ఖమ్మం జిల్లాఅధ్యక్షులు ఆర్ శివలింగం,కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు పాల్గొని పై విధంగా అన్నారు. జిల్లా అధికారుల నిర్లక్ష్యం వలన ఈ ఏడాది పని దినాల సంఖ్య భారీగా తగ్గిందని. 2022, 23 లో ప్రభుత్వం జిల్లాకు 54 . 42 లక్షల పని దినాలు లక్ష్యంగా చేయాలని పని కోసం ఎదురుచూస్తున్న కూలీల సంఖ్య జిల్లాలో భారీగా ఉంటుందని అన్నారు. వేసవిలో ఎండలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున మార్చి,ఏప్రిల్ నెలలో వీలైన పనులు పూర్తి చేయాలని, కూలీలు చేస్తున్న అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. 200రోజులు పనిదినాలు కల్పించి,కనీస వేతన చట్ట ప్రకారం రోజుకు రూ 600 రూపాయలు ఇవ్వాలని,పని ప్రదేశంలో నీడకు టెంట్లు, మంచినీళ్లు, పారా, గడ్డపార, బొచ్చ,ప్రమాద ఇన్సూరెన్స్, పనిలో ప్రమాదానికి గురైన కూలీలకు హాజరు శాతంతో పాటు వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించాలని శివలింగం అన్నారు. ఈ కార్యక్రమంలో( ఏ.ఐ.పీ.కే. ఎం.ఎస్ )రాష్ట్ర సహాయ కార్యదర్శి కంకణాల అర్జున్ రావు, వైరా డివిజన్ కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు,కంకణాల పెద వెంకటి,సాగి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దయాకర్ రెడ్డి

ఖమ్మం వాస్తవ తెలంగాణ: నూతన వధూవరులకు దయాకర్ రెడ్డి ఆశీర్వాదం ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో గురువారం జరిగిన పలు శుభకార్యక్రమాలకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఖమ్మం సారథినగర్ లోని గుర్రం జగన్మోహన్ రావు ఫంక్షన్ హాల్లో జరిగిన పిల్లి వెంకటేశ్వర్లు కుమార్తె వివాహానికి, వాసవి గార్డెన్స్ లో జరిగిన సారిక పాపారావు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. కూసుమంచి మండలం గైగొళ్లపల్లి గ్రామంలో సంగబత్తుల లక్ష్మారెడ్డి నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. అభినందనలు తెలిపి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు.



# త్రిముఖ పోరు ఎవరికి వారే యమునా తీరి

**జహీరాబాద్ బిగ్ ఫైట్....!**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి:




జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ మైన్న బీఆర్ఎస్, బీజేపీ, హస్తం అంటు ఎవరికి వారు దిమా వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీ స్థానం నుంచి బరిలో పోరు హస్తం నుండి ‘ మాజీ, ఎంపీ సురేశెట్టికర్ బరిలో మూడోసారి అభ్యర్థి గా బీజేపీ నుండి ,మాజీ ఎంపీ, బీ బీ పటీల్ బరిలో బిఆర్ఎస్, ఎంపీ అభ్యర్థిగా, గాలి అనిల్ కుమార్ అయితే ఈ ముగ్గురు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు రెండు, పాతముఖాలే కాగా..గెలుపు తమదేనంటూ ఎవరికి వారు ధీమాగా వ్యక్తం చేస్తున్నారు.అయితే మూడో అభ్యర్థి గాలి అనిల్ కుమార్,ఉన్నారు.త్రిముఖంగా. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎన్నికల తరహా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య ప్రధాన త్రిముఖ పోటీ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు త్రిముఖ పోటీలో హెరీరా హెరీరీగా తలపడ్డాతయ.

# వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్లిరామన్నపేట మండలం బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గంజి బాలమని కూతురు వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో జరిగింది . ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి జడ సంతోష్ యూత్ నాయకులు ఆవుల శ్రీధర్ జాల అమరేందర్ రెడ్డి జడల శాంతి పావురాల



నరసింహ కుక్కు సాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ హయాంలోనే బేడ బుడగ జంగాలకు న్యాయం. తూర్పాటి హనుమంతు



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు బేడ బుడగ జంగాలకు న్యాయం చేశారని బుడగ జంగం హక్కు దండు రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి హనుమంతు గుర్తు చేశారు. గురువారం నాడు ఆయన రామన్నపేట విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నపుడు కులం సర్టిఫికెట్ ఆర్డిఓ ద్వారా కాకుండా ఎంఆర్వో ద్వారా ఇచ్చేవిధంగా జీఓ పాస్ చేయించాడని తెలిపారు.దాని వల్ల మా సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు ఫీజు రీయింబర్స్ మెంట్ ద్వారా చదువుకొని ఉద్యోగాలు సంపాదిస్తున్నారు అని అన్నారు.ఆ తర్వాత వచ్చిన ఏ ప్రభుత్వం మాకు న్యాయం చేయలేదని అన్నారు.ఇప్పుడిప్పుడే బుడగజంగాల్లో చైతన్యం పెరుగుతుందని బుడగజంగాలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వం గుర్తించి బుడగ జంగాలకు అసెంబ్లీ,పార్లమెంటు స్థానాల్లో కూడా అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ఫలాలు బుడగ జంగాలకు కూడా అందాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలియజేశారు.మా సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మోతే వెంకటేష్, మోతే యాదగిరి, ముగ్గు నరసింహ, చల్ల గంగ రాజు, కళ్లెం నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంఏ మజీద్



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షుడిగా ఎంఏ మజీద్ ఉపాధ్యక్షుడిగా గాలి లింగయ్య ప్రధాన కార్యదర్శిగా కేమ రామదాసు సహాయ కార్యదర్శిగా దంతూరి సత్తయ్య లైబ్రరీ కల్చరల్ సెక్రటరీగా సుక్క శ్రవణ్ కుమార్ కోశాధికారిగా మామిడి వెంకట్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సంగిశెట్టి బాలరాజు, నోముల స్వామి, బి దినేష్ కుమార్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఎన్నికల అధికారి పంతంగి శోభన్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు.

# అవినీతి చేసింది కాబట్టే రాజీనామాకు సిద్ధమైంది..

### దుబ్బాక ఎంపీటీసీ మాదూరి జ్యోతి

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్: రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి మండల పరిషత్ నిధులను దుర్వినియోగం చేసి అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిధులను మొత్తం కూడా సభ్యుల తీర్మానాలు, ప్రోసిడింగులు లేకుండానే పనులు చేసి,పనులు చేయని వాటికి కూడా చేసినట్లుగా సృష్టించి డబ్బులను దుర్వినియోగం చేశారని ఆమే చేసిన అవినీతిపై చర్చ జరపాలని మండల పరిషత్ సమావేశంలో సభ్యులందరం కోరామని దుబ్బాక ఎంపీటీసీ మాదూరి జ్యోతి తెలిపారు ఆమె పట్ల ఎంపీటీసీ సభ్యులు ఎవరు కూడా దు-రుసుగా మాట్లాడిన దాఖలాలు లేవు అని 30వ తేదీన అవిశ్వాసంలో బలం నిరూపించుకోవడం కోసం బలం లేక,తన తప్పులు బయటపడతాయనే సాకుతోనే రాజీనామాకు సిద్ధమైందని రాజీనామా లేఖలో ఎవరి ఒత్తిడి లేకుండా వ్యక్తిగత కాలంలో రాజీనామా చేశానని చెబుతూనే అధికారం పార్టీ ఎంపీటీసీలు ఇబ్బందులు గురి చేశారని



చెప్పడం సమంజసం కాదని ఆమె అన్నారు.

# నిజామాబాద్ జిల్లా మీసేవ యూనియన్ కన్వీనర్ గా షాహిద్ అలీ ఎన్నిక

ఆర్మూర్ మార్చ్ 28 వాస్తవ తెలంగాణ న్యూస్ :మీసేవ ఆధార్ నిజామాబాద్ యూనియన్ జిల్లా కన్వీనర్ గా షాహిద్ అలీ ఎన్నికైన సందర్భంగా ఎంపీ కే. ఆర్. సురేష్ రెడ్డి రాజ్య సభ సభ్యులని కలసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం షాహిద్ అలీ మాట్లాడుతూ మీసేవ సమస్యలపై ఎంపీ కే ఆర్ సురేష్ రెడ్డి తో ఉచిత కరెంటు మరియు మీసేవ కమిషన్ పెంచడం పై చర్చించడం జరిగింది ఎంపీ కే ఆర్ సురేష్ రెడ్డి స్పందించి ప్రభుత్వం దృష్టికి కి మీసేవ సమస్యలు తీసుకెళతాం అన్నారు సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తా అన్నారు మీసేవ జిల్లా కన్వీనర్ గా ఎన్నిక చేసిన జిల్లా అధ్యక్షులు చందుపట్ల శ్రీనివాస్ కార్యదర్శి సితారి క్షవిన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సలహాదారులు



విశ్వనాథం ధర్మనందం మీరా శ్రవణ్ పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన- కార్పొరేటర్



వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్ (జిహెచ్ఎంసి):-మచ్చ బొల్లారం133 డివిజన్ లో బటన్ కుండా చలివేంద్రమును ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి పుట్నాలకృష్ణ ఈ వేసవి కాలంలో చలివేంద్రం ద్వారా ఎందరో బాటసారులకు దాహార్తి నుండి ఉపశమనం కలుగుతుందని తెలియజేశారు. అన్ని దానాలలో కన్న నీటి దానము మిన్న అని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానికులు నరేందర్ రెడ్డి,విగ్నేశ్వర్ రెడ్డి, నర్సింగ్ రావు,శ్రీశైలం యాదవ్, సంతోష్ రెడ్డి, కిట్టు, ఆనంద్, రమేష్, గోపాల్, ఆంజనే-యులు, సాయికుమార్, గణేష్, సంపత్, శ్యామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31వ తేదీన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :బాపట్ల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి బాపట్ల నియోజకవర్గ పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ మరియు ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ పూల మాలలు వేసిన అనంతరం.. బాపట్ల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తేదీ 28-03-24న టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఆధ్వర్యంలో జరిగిన మీడియా మరియు పాత్రికేయుల సమావేశంలో బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తాను రెండు లక్షల మెజారిటీతో గెలుపొందనున్నట్లు చెప్పారు, అలాగే బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో గల ఏడు అసెంబ్లీ స్థానాల్లోనూ తెలుగు దేశం పార్టీ అభ్యర్థులు విజయఢంకా మోగిస్తారని ఆయన అన్నారు. దేశంలో ప్రధానిగా మోడీనీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడటమే ఎన్ డి ఎ ప్రధాన లక్ష్యం అని కృష్ణ ప్రసాద్ అన్నారు. ప్రపంచంలో చాలా దేశాలు మోడీ ప్రధాని కావాలని చూస్తొందన్నారు, కరోనా టైంలో దేశంతో పాటు అనేక దేశాలకు మందులు, వ్యాక్సిన్ లు ఉచితంగా అందించి ప్రపంచ దేశాలకు మోడీ భారతదేశ ఖ్యాతిని మరింత చాటి చెప్పారన్నారు. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో రెండు వందల రూపాయలు ఉండే కరెంట్ బిల్లులు, వైసీపీ ప్రభుత్వంలో ఆరువందల రూపాయలకు పైచిలుకు దాటిందన్నారు, రాష్ట్రాభివృద్ధి, ఆర్థిక సంబంధమైన విషయాల్లో యువతను కార్యోన్ముఖులను చేయాల్సిన వైసీపి ప్రభుత్వం నాశిరకమైన మద్యానికి బానిసల్ని చేసి వారి ఆరోగ్యాలతో ఆటలాడుతోందన్నారు. ఈ నెల 31తేదీన బాపట్లలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రోడ్ షోను విజయవంతం చేయాలని ప్రజలకు కూటమి పార్టీల నేతలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా, సంక్షేమ పాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రయోజనాలకోసం టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కలిసిపని చేస్తున్నాయన్నారు. ప్రధాని మోడీ, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం రాబోతందని, అందుకు అనుగుణంగానే కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పని చేస్తున్నాయన్నారు. దుష్టపాలనను అంతమొందించి రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేసే ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని ఆయన అన్నారు. పోలీసు శాఖలో ఎన్నో ఉన్నత పదవులను చేపట్టి నాలుగేళ్ల క్రితం పదవీ విరమణ పొందిన బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా కృష్ణ ప్రసాద్ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాజకీయల్లోకి రావడాన్ని రాష్ట్రానికే శుభ సూచకమన్నారు. అవినీతి పరుడ్ని ఇంటికి పంపి బాపట్ల నియోజకవర్గాన్ని అవినీతి రహితంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని నరేంద్ర వర్మ అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఈనెల 31వ తేదీ ఆదివారం జరగబోయే చంద్రబాబు నాయుడు రోడ్ షోను జయప్రదం చేయాలని కూటమి పార్టీల శ్రేణులకు, నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఎన్ డి ఏ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా టీడీపీ, జనసేన బీజేపీ పార్టీలు పని చేస్తాయన్నారు. ఇంతటి అరాచకపాలనను గతంలో తానెన్నడూ చూడలేదని జగన్ రెడ్డి పాలనపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలు వైసీపీ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. అందుకు అనుగుణంగా కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు కార్యాచరణను సిద్ధం చేయనున్నట్లు లక్ష్మీ నారాయణ ప్రకటించారు. జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త శివన్నారాయణ మాట్లాడుతూ అవినీతి పాలనకు చరమగీతం పాడటానికి మరెన్నో రోజులు లేవన్నారు. ఎన్డీఏ కూటమి త్వరలోనే అధికారం లోకి రానుందని అన్నారు, చంద్రబాబు సభను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తాడికొండ దయాబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయ ప్రకాష్ నారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సెలగల రాజశేఖర్ బాబు, బాపట్ల టీడీపీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీను, బాపట్ల పట్టణ టీడీపి ప్రధాన కార్యదర్శి విన్న కోట వీరయ్య నాయుడు, బాపట్ల పట్టణ నాయకులు షేక్ కరిముల్లా, బాపట్ల జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ దాసరి యేసు బాబు, పిట్టలవాని పాలెం జనసేన మండల ప్రెసిడెంట్ హుస్సేన్ బేగ్ (దాదా) బీజేపీ బాపట్ల పట్టణ అధ్యక్షులు మామిడి రమేష్ కుమార్, పిట్టలవాని పాలెం బీజేపీ మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాస రాజు, కర్లపాలెం బీజేపీ మండల అధ్యక్షులు సాంబ శివా రెడ్డి, బాపట్ల బీజేపీ రూరల్ అధ్యక్షులు కొమ్మినేని సూర్యనారాయణ

# ప్రజాపాలన భవనం ధ్వంసంతోనే రాష్ట్ర విధ్వంసం ఆరంభమైంది



28న ఆత్మకూరు లో జరిగిన మూడు పార్టీ ల జాయింట్ ప్రెస్ కాన్ఫ రెన్స్ లో మాజీమంత్రి ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం వెల్లడి.

ఆత్మకూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే అమరావతి లోని ప్రజాపాలన ప్రగతి భవనం మొట్టమొదటిగా కూల్చివేయడం జరిగిందని ఆనాటి నుండి నేటివరకు అభివృద్ధి అనేది లేక రాష్ట్రము విధ్వంసం చేయబడిందని గురువారం ఆత్మకూరు లో రవితేజ కల్యాణ మండపం నందు ఏర్పాటు చేయబడిన టిడిపి, బిజెపి జనసేన మూడు పార్టీ ల జాయింట్ మీడియా ప్రతినిధుల సమావేశంలో మాజీమంత్రి ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. ఈ నాడు పరిపాలిస్తున్న ప్రభుత్వం అభివృద్ధి ని ఆమడ దూరంలో ఉంచి దోచుకోవడం ప్రశ్నిస్తే కేసులు బనాయించడం ప్రజలను భయ బ్రాంతులకు గురి చేయడం తప్ప చేసిందేమి లేదని పేర్కొన్నారు.గత 10 సంవత్సరాలు ముందు తాను మంత్రిగా ఉన్నపుడు ఆత్మకూరు నియోజకవర్గన్ని అన్నివిధాలా అభివృద్ధి పదంలో నడిపించింది ప్రజలు గమనిస్తున్నారన్నారు. పది సంవత్సరాలు నుండి నియోజకవర్గన్ని ఒకే కుటుంబం గుత్యాధిపత్యంలో ఉన్నప్పటికీ గతంలో జరిగిన అభివృద్ధి ఈ ఐదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి ప్రజలు బేరీజు వేసుకొని పట్టం ఎవరికీ కట్టాలో ప్రజలు అలోచించి తీర్పు ఇవ్వాలన్నారు సోమశిల జలాశయం గతంలో కురిసిన వర్షాలకు సిదిలావస్థకు చేరుకుంటే సోమేశ్వర ఆలయం కూడా సిదిలావస్థకు చేరుకుంటే ఈ ప్రాంతవాసుల జీవనాడి అయినా జలాశయాన్ని నిధులు లేవని మరమ్మతులు చేయించలేని ప్రభుత్వమని ఆ నాడు సోమశిల ఉత్తర కాలువ పనులు ప్రారంభిస్తే ఈ నాడు నిధులు లేవని నిలిపి వేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదని విమర్శించారు. రేపటి తరానికి ఎలాంటి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్రము విధ్వంసం కాకుండా జరగబోవు ఎన్నికల మహా సంగ్రామానికి సన్నద్ధమౌతున్నట్లు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు 28వ తేదీ నుండి పార్టీ కన్వీనర్ లు కమిటీ ల ప్రధాన కార్యదర్శి లతో జాయింట్ మీడియా సమావేశం సహకారంతో ముందుకు సాగుతుందని వెల్లడించారు.ప్రతి నియోజకవర్గం లో 28 న పార్టీ కార్యాలయ ప్రారంభం కార్యాలయంలో ఒక భాగంలో 14మందితో ఎలక్షన్ మార్రూమ్ ఏర్పాటు చేసి ప్రతి రోజు సమీక్ష జరుగుతుందని ప్రజాగళం కార్యక్రమం చంద్రబాబు 27నుంచి కుప్పం నుంచి ప్రారంబించి 30 వరకు కొనసాగి 29న సీనియర్ లీడర్లు ప్రజలును ప్రభావితం చేయు మేధావులను కలసి 30న కార్యకర్తల సమావేశం కార్యకర్తలు నాయకుల మనోభావాలు తీసుకొని నియోజకవర్గాల వారీగా యూనియన్లను కలిసి మద్దతు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆక్రమణలు దోపిడీలు మీద చర్చించి ప్రజలకు గడప గడపకు వెళ్లి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు భవిష్యత్తు లో ఉమ్మడి పార్టీల ముఖ్యమంత్రి గా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి తెలియజేయడం జరుగుతుందని ఓర్కొన్నారు గురువారం సాయంత్రం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి దర్గా లో పూజలు నిర్వహించి ప్రజాగళం నిర్వహిస్తామని వెల్లడించారు ప్రజలందరిని కలసి మూడు నాలుగు తేదీల్లో సంగం చేజర్ల మండల సమావేశాల్లో అనంతరం మర్రిపాడు అనంతసాగరం సమా మావేశాలు నిర్వహించబడుతుందని తెలియజేసారు. సమావేశాలకు అనంతరం ఆత్మకూరు రూరల్ సమావేశాలు ఏర్పాటుచేసి ఏప్రిల్ 7తర్వాత రెండవ విడత సమావేశాలకు సన్నద్ధం అవుతామని తెలియజేసారు ప్రజలందరూ రాష్ట్ర భవిష్యత్తు గురుంచి అలోచించి సూపర్ సిక్స్ మహా శక్తీ పథకాలు ఇప్పటికే ప్రకటించామని అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో అమలు చేస్తామని ప్రకటించారు కార్యక్రంలో అన్నిమండలాల కన్వీనర్లు కమిటీ ల ప్రధాన కార్యదర్సులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొనడం సమైక్యతకు నిదర్శనం





### ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి.

ఎ.ఎస్ పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):పండుగలు ఐకపత్యానికి ప్రతీకలని, పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లీం సోదరులు ఏర్పు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం సమైక్యతకు నిదర్శనమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన అనంతసాగరంలో ముస్లీం మైనారిటిల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత స్థానిక దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్ ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారితో కలసి ఇఫ్తార్ అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటివిక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రంజాన్ మాసాన్ని నిష్ఠ నియామలతో పాటిస్తూ ముస్లీం సోదరులు ఉపవాసదీక్షలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు దోహదపడుతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మైనారిటిలకు పెద్దపీట వేసిందని వివరించారు. మైనారిటిలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్లు అందచేసి వారి అభ్యున్నతికి బాటలు వేశారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మౌజన్లకు, ఇమామ్ లకు గౌరవ వేతనం అందిస్తూ ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రోత్సహించారని, మైనారిటిల అభ్యున్నతి మా ప్రభుత్వ బాధ్యత అన్నారు.

# ఏఎస్ పేట దర్గాలో ప్రార్థనలు చేసిన ఆనం విపిఆర్




ఆనం విపిఆర్. లకు ఘన స్వాగతం

ఏఎస్ పేట( వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ). మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాను తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి లు సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా దర్గా పూజారి సాదరంగా ఆహ్వానించారు దర్గా లోపల ఉన్న ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గలీఫ్ వస్త్రాలు పూల దుప్పట్లు ఉంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు దర్గా ఉప సజ్జదా ఎస్ జి ఎన్ జూనేద్ పాష ప్రత్యేక దర్శనం చేయించి వారికి హజరత్ వారి వస్త్రాలను బహుకరించారు అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు ఈ మేరకు దుర్గా సెంటర్ నుండి భారీ ర్యాలీగా సభా స్థలికి చేరుకున్నారు టిడిపి నాయకులు కార్యకర్తలు గజమాలతో స్వాగతించారుఈ కార్యక్రమంలో వారి వెంట రంగ మయూరి రెడ్డి,జిల్లా మైనారిటీ నాయకులు సయ్యద్ సమీ హుసేని, షేక్ జాఫర్,ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్,మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు నంది వివేకానందారెడ్డినాయకులు కాటంరెడ్డి రవీంద్ర రెడ్డి, కాటంరెడ్డి నరసింహారెడ్డి పులిమి సుధాకర్ రెడ్డిఅల్లంపాటి కృష్ణారెడ్డి, డాక్టర్ ఖాజామీయా, వాకిచర్ల బాబు అల్లంపాటి మాధవరెడ్డిసందాని బాబా,ఖాదర్ భాషా, షేక్ అఫ్జల్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కావలి కనకపట్నంలో గెలుపు ఎవరిదో ?

### కావ్య వర్సెస్ రామిరెడ్డి పోటీ రసవత్తరం.



నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కావలి అసెంబ్లీ నియోజకవర్గం ఎంతో కీలకం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కనకపట్నంగా పేరొందిన కావలిలో ఈసారి పైచేయి ఎవరు సాధిస్తారో అని అన్ని వర్గాల్లో ఉతకంఠత నెలకొని ఉంది. 1952లో ఏర్పడిన ఈ నియోజకవర్గానికి 15సార్లు ఎన్నికలు జరగగా 6పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వినయం సాధించారు. 1952లో తొలి శాసనసభ్యుడుగా ప్రజా పార్టీకి చెందిన బత్తిన రామకృష్ణా రెడ్డి ఎన్నికైనారు. అప్పటినుండి టి డి పి ఆవిర్భావం వరకు 6సార్లు ఎన్నికలు జరగగా 2సార్లు ప్రజా పార్టీ మరో 2సార్లు కాంగ్రెస్ 2 పర్యాయాలు స్వతంత్రులు విజయం సాధించారు. టి డి పి ఆవిర్భావం అనంతరం 4సార్లు కాంగ్రెస్ 3సార్లు టి డి పి 2సార్లు వై సి పి అభ్యర్థులు విజయం సాదించారు. కాంగ్రెస్ నుంచి కలికి యానాది రెడ్డి 1985 నుంచి 1994 వరకు వరుసగా గెలిచి ఆయన మంత్రిగా కూడా పని చేశారు. 2009లో జరిగిన నియోజకవర్గ పునర్విభజనలో కావలిలో ఉన్న జలదంకి, కలిగిరి, కొండాపురం మండలాలు ఉదయగిరి నియోజకవర్గం లోకి వెళ్లాయి. అల్లూరు నియోజకవర్గంలో ఉన్న



అల్లూరు, బోగోలు, దగదర్తి మండలాలు కావలి లో చేరాయి. పునర్విభజన అనంతరం 2009లో టి డి పి అభ్యర్థిగా బీద మస్తాన్ రావు 2014, 2019లో వై సి పి అభ్యర్థిగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి విజయం సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం కోసం ముచ్చటగా మూడోసారి వై సి పి తరుపున రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బరిలో నిలిచారు. టి డి పి అభ్యర్థిగా దగ్గుమాటి వెంకట (కావ్య) కృష్ణా రెడ్డి పోటీ చేస్తున్నారు. వీరిద్దరి మధ్య పోటీ ర-సవత్తరంగా మారనుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028